

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహనుండాలి

జిల్లా మలేరియా అధికారి రాజకుమార్

ప్రజాశక్తి - గణపవరం

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా మలేరియా అధికారి జి.రాజకుమార్ అన్నారు. పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ముప్పర్తిపాడు, వెంకట్రాజపురం గ్రామాల్లో జరిగిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్ని మాట్లాడారు. దోమల నివారణలో స్థానికులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, రోగులకు మెరుగైన వైద్యం అందించే విధంగా ఆసుపత్రి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్ రెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి జి.వెంకటేశ్వర్లు, హెచ్‌వి.సుబ్బలక్ష్మి, పిహెచ్‌ఎన్.అన్నాకుమారి, ఆరోగ్య సిబ్బంది సునీత, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పోరు.. సిపిఎం ప్రజాపోరు

కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా విజయవంతం

నినాదాలతో హోరెత్తిన కలెక్టరేట్ ప్రాంగణం

సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

ప్రజా సమస్యలను గాలికొదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు: సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

నరసాపురం ఆర్‌డిఒ కార్యాలయం, పలు తహశీల్దార్ కార్యాలయాల వద్దా ధర్నాలు

ప్రజాశక్తి - భీమవరం

ప్రజాపోరు ముగింపులో భాగంగా స్థానిక కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన ధర్నా విజయవంతమైంది. జిల్లా నలుమూలల నుంచి వివిధ తరగతుల ప్రజానీకం ధర్నాకు తరలొచ్చారు. కలెక్టరేట్ ప్రాంగణంలో కింద బైఠాయించి ధర్నా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా చేసిన నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. ఈ నెల 8వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్రలు నిర్వహించి 14న మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కరపత్రాలు పంచి ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. నిత్యావసరాల ధరలు తగ్గించాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలని, పిల్లలు, మహిళలపై అఘాయిత్యాలు అరికట్టాలని, విద్యుత్ స్మార్ట్‌మీటర్ల బిగింపు, ట్రూఅప్ ఛార్జీల భారం ఆపాలని, జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజాపోరు ముగింపులో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడారు. వంటనూనె, గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయన్నారు. సామాన్య ప్రజానీకం జీవించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పెరిగిన ధరలకు, వస్తున్న జీతాలకు పొంతన లేకుండా పోయిందన్నారు. ప్రజల వద్ద నుండి దోచుకుని బడా కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం మార్గం సులభం చేసిందన్నారు. ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికొదిలేశాయని విమర్శించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ ఉచిత ఇసుక ఇస్తామని అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఇసుక దొరకక భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రహదారులన్నీ దెబ్బతిన్నాయని, కనీసం మరమ్మతులు కూడా చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.కళ్యాణి మాట్లాడుతూ జిల్లాలో మద్యం దుకాణాలు విచ్చలవిడిగా ఏర్పాటు చేశారని, సమయ పాలన లేకుండా యథేచ్ఛగా అమ్ముతున్నారని ఆరోపించారు. ఏరులై పారుతున్న మద్యాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు ఇప్పటికీ పూర్తిగా అందించకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భీమవరంలో డంపింగ్ యార్డుకు స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. తాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలన్నారు. పాత బస్టాండ్ వద్ద తొలగించిన అల్లూరి సీతారామరాజు భవనాన్ని పున:నిర్మించాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు కె.రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ నిలిపివేయాలని, నేషనల్ మోనిటైజేషన్ విధానం రద్దు చేయాలని కోరారు. దుర్మార్గమైన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. సీనియర్ నేత జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ కాలుష్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని తాగునీటి చెరువులన్నీ కాలుష్యంతో ఉన్నాయని, వాటిని ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు మాట్లాడుతూ దళితులపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో దళితుల శ్మశానాల్లో ఆక్రమణలు తొలగించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ చదలవాడ నాగరాణికి అందజేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు సమస్యలపైనా, అభ్యుదయ గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో బాతిరెడ్డి జార్జి, మామిడిశెట్టి రామాంజనేయులు, ఎం.వైకుంఠరావు, కె.తవిటినాయుడు, ధనికొండ శ్రీను, గొర్ల రామకృష్ణ, మల్లిపూడి రామాంజనేయులు, ఇంజేటి శ్రీను, ఎస్.అసిరియ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చైతన్యప్రసాద్, ఎస్‌కె.వలీ, స్థానిక నేతలు కె.విజయ్, బొక్కా సత్యనారాయణ, బంగారు వరలక్ష్మి, ఆకివీడు, ఉండి, కాళ్ల, పాలకోడేరు, వీరవాసరం, భీమవరం టౌన్, రూరల్ ప్రాంతాల ప్రజలు, నేతలు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద బైఠాయించి నినదిస్తున్న నేతలు, ప్రజలు



నరసాపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా

నరసాపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారాలు మోపుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు విమర్శించారు. ప్రజాపోరు ముగింపులో భాగంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దిరాజు, త్రిమూర్తులు మాట్లాడుతూ ధరలను అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికల ముందు చెప్పి తాజాగా ట్రూఅప్ ఛార్జీల పేరిట భారాలు మోపడం దారుణమన్నారు. ఇసుక కొరత వల్ల నిర్మాణరంగం, దానికి అనుబంధంగా ఉన్న సుమారు 30 రకాల వ్యాపార, ఉపాధి రంగాలు కుదేలైపోయాయన్నారు. ఉచిత ఇసుకను సక్రమంగా అమలు చేసి నిర్మాణ రంగాన్ని ఆదుకోవాలని కోరారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయ సిబ్బందికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్, నేతలు తెలగంశెట్టి సత్యనారాయణ, పొగాకు నారాయణరావు, నోముల కొండ, బూడిద జోగేశ్వరరావు, కోడి లక్ష్మణ్, కోరాడ బద్రి, పొన్నాడ మల్లేష్, పైలా సత్తిబాబు, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

పోడూరు: పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించాలని సిపిఎం నేత కాకర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ఫాజిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ మాట్లాడగా నేతలు మూడే మోజేష్, బొంతు శ్రీను, కొప్పర్తి నరసింహమూర్తి, ఎం.గణపతి, గంగాజలం, బొక్కా వెంకటేశ్వరరావు, బండి రూపా వెంకటేశ్వరరావు, కె.సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, నేత దూలం ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆకుల రాజు, తాడి బాలయ్య, పులుపు మన్మధరావు, బొంతల నాగరాజు, బడేటి సుబ్బారావు, పెనగంటి దుర్గ పాల్గొన్నారు.

దాళ్వాలో ప్రతి ఎకరాకూ సాగునీరు

డిసెంబర్ 31 నాటికి తాగునీటి చెరువులు నింపుకోవాలి

ఏప్రిల్ 15న కాలువలు మూసివేత, జూన్ 1న మళ్లీ నీరు విడుదల

నీటి పారుదల సలహామండలి సమావేశ నిర్ణయం

ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి : కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

దాళ్వా సీజన్‌లో వరిసాగుకు ప్రతి ఎకరాకూ సాగునీరు అందించాలని జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్ణయించింది. సమావేశం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. కాలువలు మూసివేత, మళ్లీ నీరు విడుదల, ఆధునికీకరణ పనులు, వంతులవారీ విధానం, తాగునీటి చెరువులు, ఆక్వా చెరువులకు నీరు నింపుకోవడం వంటి అంశాలపై చర్చించారు. అయితే టీచర్ ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం, అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండటంతో జిల్లాకు సంబంధించిన మంత్రులు, ప్రజాప్రతినిధులెవ్వరూ సమావేశానికి హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో సమస్యలపై పెద్దగా చర్చ సాగలేదు. డిసెంబర్ 31వ తేదీ నాటికి తాగునీటి చెరువులు నింపుకోవాలని, వ్యవసాయ మాసూళ్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, వచ్చే ఏడాది ఏప్రిల్ 15న కాలువలు మూసివేసి, తిరిగి జూన్ 1న కాలువలకు నీటిని విడుదల చేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో తాగు, సాగునీటికి ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. దాళ్వాలో ప్రతి ఎకరాకూ పూర్తిస్థాయిలో సాగునీటిని అందించాలన్నారు. జిల్లాలోని 20 మండలాల్లో తొమ్మిది ప్రధాన కాల్వల ద్వారా 4,03,001 ఎకరాల ఆయకట్టుకు నీటి సరఫరా జరుగుతుందన్నారు. డిసెంబరు 31వ తేదీలోగా జిల్లాలో అన్ని చెరువులు, ఒహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులు పూర్తిస్థాయిలో నింపుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. చేపలు, రొయ్యల చెరువుల్లో పూర్తిగా నీరు నింపుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రబీలో కొంతమేర నీటి లభ్యత తక్కువగా ఉన్నందున నీటి పొదుపు చర్యలను పాటించాలని, వంతులవారీ విధానం అమలు చేయాలని అన్నారు. కాలువల మూసివేత సమయంలో చేపట్టాల్సిన మరమ్మతు పనులకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలను సిద్ధం చేయాలని అన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు, ఆర్‌డిఒలు కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దాసి రాజు, ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా నీటిపారుదల శాఖాధికారి పి.నాగార్జునరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ ఎస్ఇ ఎ.రఘునాథబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ జిల్లా అధికారి బివివి.నాగేశ్వరరావు, జిల్లా డ్రెయినేజీ అధికారి పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, మత్స్య శాఖాధికారి కె.వివేక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

జిల్లా నీటిపారుదల శాఖాధికారి పి.నాగార్జునరావుపై కలెక్టర్ నాగరాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో వివిధ అంశాలపై వ్యవసాయ శాఖ జెడి వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖాధికారి నాగార్జునరావు మధ్య చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో రైతులకు పూర్తిస్థాయిలో నీళ్లందించకపోతే రోడ్డు ఎక్కుతారని నాగార్జునరావు ప్రస్తావించారు. దీంతో కలెక్టర్ నాగరాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీరు కాలవలపై పని చేయడం కాదని, రైతులను దృష్టిలో పెట్టుకుని పని చేయాలి' అని అన్నారు. మూడుసార్లు తుఫాన్లు, నాలుగుసార్లు వర్షానికి వరిపైరు దెబ్బతిని రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. పంట మునిగిపోయిన ప్రతిసారీ తిరిగి నాట్లు వేశారే తప్ప సాగు మానేయలేదని గుర్తు చేశారు. 'మీరు, నేను అయితే వ్యవసాయం చేయలేక పారిపోయేవాళ్లం' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అండగా ఉండి వారి సమస్యలను దృష్టిలో ఉంచుకుని పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని ఆదేశించారు.

ప్రజలకు పాలన చేరువతో ప్రత్యేక గుర్తింపు

ప్రొబిషనరీ సివిల్ సర్వీసెస్ అధికారులతో కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ప్రజలకు చేరువగా పాలనా నిర్ణయాలు అమలు చేసినప్పుడే ఒక ప్రత్యేక గుర్తింపు పొందగలమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ట్రెయినీ ఐఎఎస్‌లకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో పది మంది ప్రొబిషనరీ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులు కలెక్టర్‌ను కలిసి జిల్లాలో గత ఐదు రోజులుగా వారు క్షేత్రస్థాయిలో పరిశీలించిన, అవగాహన చేసుకున్న అంశాలను వివరించారు. సివిల్ సర్వీసెస్‌కు ఎంపికై ముస్సోరిలో శిక్షణ పొందుతున్న 99వ బ్యాచ్ ప్రొబిషనరీ అధికారులు శిక్షణలో భాగంగా జిల్లాకు 'ఫీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్' నిమిత్తం ఈ నెల తొమ్మిదో తేదీన జిల్లాకు వచ్చారు. వీరు జిల్లాలో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి వివిధ శాఖల ద్వారా అట్టడుగు వర్గాల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు పథకాల అమలు, వివిధ శాఖల పని తీరు, తదితర అంశాలపై పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా వ్యవసాయం, ఆక్వా సాగు ఉందని తెలిపారు. జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. సమాజంలోని అన్ని తరగతుల ప్రజల అభ్యున్నతికి క్షేత్రస్థాయిలో అవగాహన చేసుకుని ఉత్తమ సేవలు అందజేయాలని సూచించి వారికి అభినందనలు తెలిపారు. వీరి వెంట జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, ట్రెయినీ సివిల్ సర్వీసెస్ అధికారులు కాత్యాని సింగ్, రూపాలి సున, భగత్ షమల్ కళ్యాణ్‌రావు, నౌషీన్, శ్రీకృష్ణ శ్రీరామ సుహెర్, యాష్‌చంద్ర ప్రకాష్ సింఘాల్, లక్ష్మణ్ ఆనంద్, సుశాంత్ కుమార్, రాజేష్ కుమార్, అనికెట్ శాండిల్య, భీమవరం ఆర్‌డిఒ కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఉన్నారు.



సివిల్ సర్వీసెస్ ప్రొబిషనరీ అధికారులతో కలెక్టర్, జెసి

4.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

డిసెంబర్ నెలాఖరుకు మాసుళ్ల ప్రక్రియ పూర్తి

265 రైతుసేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు

ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో సొమ్ము జమ

70 కేజీల ధాన్యం బస్తాకు రూ.1725, క్వింటాకు రూ.2300 మద్దతు ధర అందించేలా చర్యలు

వ్యవసాయ శాఖ జెడి జెడ్.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం వరి పంట మాసూళ్ల ప్రక్రియ ప్రారంభమైందని, డిసెంబర్ నెలాఖరు నాటికి మాసూళ్లు పూర్తవుతాయని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సీజన్‌లో 4.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా తీసుకున్నామన్నారు. జిల్లాలో మాసూళ్ల ప్రక్రియ, ధాన్యం సేకరణ, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, రైతులకు మద్దతు ధర కల్పన, ధాన్యం సొమ్ము జమ వంటి విషయాలపై ప్రజాశక్తి ముఖాముఖిలో ఆయన పలు వివరాలు వెల్లడించారు.



ప్రశ్న: ఈ సీజన్‌లో ఎన్ని ఎకరాల్లో వరి సాగు చేశారు?

జెడి: జిల్లావ్యాప్తంగా 20 మండలాల్లో రైతులు సుమారు రెండు లక్షల ఎనిమిది ఎకరాల్లో వరి సాగు చేశారు.

ప్రశ్న: ఎంతమేర మాసూళ్ల ప్రక్రియ పూర్తయ్యింది?

జెడి: జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు సుమారు 20 వేల ఎకరాల్లో మాసూళ్ల ప్రక్రియ పూర్తయ్యింది. పెంటపాడులో 3265 ఎకరాలు, తాడేపల్లిగూడెంలో 12943 ఎకరాలు, తణుకులో 1733 ఎకరాలు, గణపవరంలో 850 ఎకరాలు, ఇరగవరంలో 245 ఎకరాల్లో మాసూళ్లు జరిగాయి. డిసెంబర్ నెలాఖరు నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుంది.

ప్రశ్న: ఈ ఏడాది ఎంతమేర ధాన్యం సేకరించాలని లక్ష్యంగా తీసుకున్నారు?

జెడి: జిల్లావ్యాప్తంగా 4.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా తీసుకున్నాం. ఇప్పటి వరకు 15 వేల టన్నుల ధాన్యాన్ని రైతుసేవా కేంద్రాల ద్వారా సేకరించాం. సుమారు 20 వేల టన్నుల ధాన్యాన్ని రైతులు బయటకు అమ్ముకున్నారు.

ప్రశ్న: ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతుకు సొమ్ము జమకు ఎంత సమయం పడుతోంది?

జెడి: ప్రతి రైతు దగ్గర నుంచి పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసేలా అన్ని చర్యలూ చేపట్టాం. రైతు దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో ధాన్యం సొమ్మును వారి ఖాతాల్లో జమ చేసేలా అన్ని చర్యలూ చేపట్టాం. ఇప్పటి వరకు ఎవరికీ ఎటువంటి పెండింగూ లేదు.

ప్రశ్న: ఎంత తేమ శాతానికి కొనుగోలు చేస్తున్నారు?

జెడి: ప్రభుత్వం 17 తేమ శాతానికి కొనుగోలు చేసేలా నిర్ణయం తీసుకుంది. ఈ విధంగానే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాం. అయితే మిషన్ ద్వారా కోత కోస్తే 25 నుంచి 26 శాతం వరకు తేమ శాతం, కూలీల ద్వారా కోత కోస్తే 23 నుంచి 24 శాతం వరకు తేమ వస్తుంది. వారం రోజులుపాటు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాల్సి ఉంది.

ప్రశ్న: ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు?

జెడి: జిల్లావ్యాప్తంగా 340 రైతుసేవా కేంద్రాలు ఉన్నాయి. అయితే కొన్నిచోట్ల మూడు రైతుసేవా కేంద్రాలు ఉన్నచోట ఒకే కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. 340 రైతుసేవా కేంద్రాలను క్లస్టర్లుగా విభజించాం. జిల్లాలో 265 రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేశాం.

ప్రశ్న: ధాన్యాన్ని రైతులు నేరుగా రైస్ మిల్లులకు అమ్ముకోవచ్చా?

జెడి: ధాన్యం కొనుగోలును ప్రభుత్వం సులభతరం చేయడమే కాకుండా రైతులు అమ్ముకునేందుకు వీలుగా ఎంతో వెసులుబాటు కల్పించింది. రైతుసేవా కేంద్రంలో ధాన్యం వివరాలు ట్రక్ షీట్లో పొందుపరిచే సమయంలో రైతులు ఏ మిల్లులో ధాన్యం అమ్ముకోవచ్చునుకుంటున్నారో అడిగి దాని ప్రకారం జరిగేలా రైతులకు నచ్చిన చోట ధాన్యం అమ్ముకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది.



ప్రశ్న: గోనె సంచుల కొరత ఏమైనా ఉందా?

జెడి: జిల్లావ్యాప్తంగా 30 లక్షల గోనె సంచులను అందుబాటులో ఉంచాం. వీటిని ఆయా రైతుసేవా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచాం. గోనె సంచుల కొరత ఎక్కడా లేదు.

ప్రశ్న: జిల్లాలో ల్యాబ్‌ల ఏర్పాటుకు ఏమైనా చర్యలు తీసుకున్నారా?

జెడి: తాడేపల్లిగూడెంలో ఫెర్టిలైజర్ ల్యాబ్ ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలో చర్యలు చేపట్టాం. సుమారు రూ.50 లక్షలతో పనులు చేపట్టినప్పటికీ మధ్యలో నిలిచిపోయాయి. దీంతో మరో రూ.70 లక్షలు అదనంగా రూ.కోటీ 20 లక్షలు వెచ్చించి ఫెర్టిలైజర్ ల్యాబ్‌ను నిర్మించి ప్రారంభోత్సవం కూడా చేశాం. ఇదే ప్రాంతంలో మరో రూ.కోటీ 60 లక్షలతో పురుగుమందుల పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు కూడా చేశాం. రాష్ట్రంలో కేవలం నాలుగు ప్రాంతాల్లో మాత్రమే ఈ ల్యాబ్ ఉంది. ఐదోదిగా తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో ఉన్న వివిధ జిల్లాలకు సంబంధించి వ్యవసాయానికి అవసరమైన అన్నిరకాల పరీక్షలు ఈ ల్యాబ్‌లో నిర్వహిస్తాం.

ప్రశ్న: రైతులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

జెడి: రైతులు మాసూళ్ల ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలి. తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే అమ్ముకోవాలి. సాధారణ రకం 70 కేజీల బస్తాకు రూ.1725, ఒక క్వింటాకు రూ.2300 మద్దతు ధరగా నిర్ణయించారు. గ్రేడ్-1 రకానికి క్వింటాకు రూ.2325 అందిస్తున్నాం. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి

18న కలెక్టరేట్ వద్ద ధర్నా

ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మి, జ్యోతి

భీమవరం : రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు, జిఒలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతపల్లి లక్ష్మి, దిగుపాటి జ్యోతి తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు వాగ్దానాలను, హామీలను ఇవ్వడమే తప్ప అమలు చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధికారులను, ప్రజాప్రతినిధులను రాష్ట్రస్థాయి నుంచి మండల స్థాయి వరకు కలిసి తమ సమస్యలను వివరించామని, కానీ నేటి వరకు తమ సమస్యలను పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యాన్ని ప్రజల వద్దకు చేర్చే తమను అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని, దీనిలో భాగంగా భీమవరం కలెక్టరేట్ వద్ద ఈనెల 18వ తేదీన ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆశ వర్కర్లంతా పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

ధైర్యశీలి భగవాన్ బిర్సా

కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

భారతదేశంలో బ్రిటిష్ వాళ్ల వలస వాద వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేటులో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన నాయకుడు, స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్లేయుల మన దేశాన్ని పాలించే రోజులలో వారి అరాచకాలను ఎదిరించిన ఆదివాసీ యోధుడు బిర్సా ముండా ఒకరని అన్నారు. 2 వేల సంవత్సరంలో ఆయనకు తగిన గౌరవాన్ని అందజేస్తూ కేంద్ర ప్రభుత్వం జార్ఖండ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈయన 1875 సంవత్సరం నవంబరు 15వ తేదీన జన్మించి, 1900 సంవత్సరం జూన్ 9వ తేదీన మరణించారని అన్నారు. బిర్సా ముండా 1886 నుంచి 1890 ఆంగ్లేయుల ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగించారు. గిరిజనులకు తగిన శిక్షణ ఇచ్చి బ్రిటీషర్లపై పోరాట యోధులుగా తీర్చిదిద్దారన్నారు. 1900 సంవత్సరం మార్చి మూడవ తేదీన బిర్సా ముండా జమ్ కోపాయ్ అటవీ ప్రాంతంలో నిద్రిస్తున్న సమయంలో బ్రిటిష్ సైనికులు అతనిని అరెస్టు చేశారని, బిర్సా ముండాను జైలులో పెట్టిన కొద్దిరోజులకే కన్నుమూశారాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి.పుష్పరాణి, వసతి గృహ అధికారి డి.శ్రీనివాసు, టైపిస్ట్ బి.కమల కుమారి, జూనియర్ అసిస్టెంట్ జి.దుర్గారావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : గిరిజనుల హక్కుల కోసం, దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే శ్వేత జాతీయులను ఎదిరించి పోరాటం సాగించిన యోధుడు బిర్సా ముండా అని ఎపి నిట్ అసోసియేట్ డీన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ డాక్టర్ కిరణ్ తీపర్తి పేర్కొన్నారు. నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్, ఆచార్యులు డాక్టర్ ఎన్‌వి.రమణారావు ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ కిరణ్ తీపర్తి మాట్లాడుతూ అసోసియేట్ డీన్ డాక్టర్ వి.సందీప్, సాస్ అసిస్టెంట్‌లు సంధ్యారాణి పాల్గొన్నారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

18న సిసిఎల్‌ఎకి రాయబారం

ప్రజాశక్తి - ఉండి

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 18న విఆర్‌ఎల సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళగిరి సిసిఎల్‌ఎకి రాయబారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విఆర్‌ఎల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సుబ్బారావు తెలియజేశారు. శుక్రవారం ఉండిలో జరిగిన మండల విఆర్‌ఎల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి దశ జిల్లా కలెక్టర్లకి రాయబారం పూర్తయిందని, రెండో దశ సిసిఎల్‌ఎకి రాయబారం నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే ఫలితాన్ని బట్టి తదుపరి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ మంత్రి, ఇతర మంత్రులు, అధికారులను కలిశామని, కొత్తగా అధికారంలోకి వచ్చాము కాబట్టి ఒక మూడు మాసాల సమయం కావాలని చెప్పి ఉన్నారన్నారు. ఇప్పుడు సుమారు 5 మాసాలు కావస్తుంది కాబట్టి మరొకసారి గుర్తుచేసే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానమైన సమస్యలు గ్రామ రెవెన్యూ సహాయకులకు వేతనాలు అతి తక్కువగా ఉన్నాయని, డ్యూటీలు చేయడమే చాలా కష్టంగా ఉందని సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.ఆంజనేయులు అన్నారు. సంవత్సరాల తరబడి తాత పోస్టుల్లో, తండ్రి పోస్టుల్లో కొనసాగుతున్న వారిని విఆర్‌ఎలుగా గుర్తించాలన్నారు. అటెండర్, నైట్ వాచ్‌మెన్ డ్యూటీలు గ్రామ రెవెన్యూ సహాయకులతో చేయిస్తున్నారని, కానీ వారికి ఎటువంటి భరోసా లేకుండానే చేయిస్తున్నారని అన్నారు. అన్ని ప్రాంతాలలో ఖాళీ అయిన విఆర్‌ఎ పోస్టులను భర్తీ చేయకుండా ఉండటం వల్ల ఇప్పుడు పనిచేస్తున్న వాళ్ల మీదే అదనపు పనిభారం పడుతుందని, దీనివల్ల పని ఒత్తిడికి గురై విఆర్‌ఎలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సహృదయంతో గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న జరిగే రాయబారం కార్యక్రమంలో విఆర్‌ఎలు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్ల అబ్బాయి, అచ్చయ్య, డానియల్ మాట్లాడారు.

ఇఎస్‌ఐ ఆసుపత్రి నిర్మించాలి

అసెంబ్లీలో ప్రశ్నించిన ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ

తణుకు : పారిశ్రామిక ప్రాంతమైన తణుకులో ఇఎస్‌ఐ ఆసుపత్రి నిర్మాణం చేయాలని శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో తణుకు నియోజకవర్గ ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా కార్మికశాఖా మంత్రి దృష్టికి తణుకు, పరిసర ప్రాంతాల్లో 60 వేల మంది కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సమస్యలు తీసుకెవెళ్లారు. ఇఎస్‌ఐ, బీమా కలిగి ఉన్న సభ్యులు చికిత్స కోసం సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజమండ్రి ఇఎస్‌ఐ ఆసుపత్రికి వెళ్లవలసి వస్తుందని, 2014-19 మధ్యలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఇఎస్‌ఐ ఆసుపత్రి నిర్మాణానికి అనుమతులు చేశారని, దీనికి తాము 1.14 ఎకరాల భూమి కేటాయించినట్లు తెలిపారు. తరువాత 2019లో వైసిపి ప్రభుత్వం రాగానే నిర్మాణాన్ని గాలికి వదిలేశారని ఆరిమిల్లి సభకు తెలియజేశారు. ప్రస్తుతం తణుకులో ఉన్న ఇఎస్‌ఐ డిస్పెన్సరీ అద్దె భవనంలో ఉంటుందని, సౌకర్యాల కొరత ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమర్థిస్తూ తణుకుకు ఇఎస్‌ఐ ఆసుపత్రి మంజూరు చేయడానికి వంద శాతం కృషి చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

20న మండల పరిషత్ సమావేశం

గణపవరం : గణపవరం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 20వ తేదీ స్థానిక మండల పరిషత్ భవనంలో మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని ఎంపిడిఒ ఆర్.బేబి శ్రీలక్ష్మి శుక్రవారం తెలిపారు. మండలపరిషత్ అధ్యక్షులు దండు వెంకటరామరాజు అధ్యక్షత వహిస్తారన్నారు. ఎంపిటిసిలు, సర్పంచులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ

నరసాపురం : మండలంలోని లింగనబోయిన చర్ల గ్రామంలో కాలం చెల్లిన తినుబండారాలు విక్రయిస్తున్న ఇద్దరు వ్యాపారులపై శుక్రవారం ఫుడ్ కంట్రోల్ అధికారులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీనివాసరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్ఆర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని స్కూల్ పిల్లలకు కాలం చెల్లిన తినుబండారాలు విక్రయిస్తున్నట్లు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారికి ఫిర్యాదులు అందాయన్నారు. ఆయన ఆదేశాల మేరకు గ్రామంలోని రెండు కిరాణా షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. రెండు దుకాణాల్లో నిల్వ సరుకులు గుర్తించామన్నారు. వ్యాపారి వి.వెంకట సురేష్ షాపులో 41 ప్యాకెట్స్, వి.రాజులు షాపులో 85 ప్యాకెట్స్ గుర్తించి వీరిద్దరిపై కేసులు నమోదు చేసామన్నారు. సివిల్ సప్లై డీటీ ఐయితే సత్యనారాయణ, వీఆర్ఓ కె.సూర్యనారాయణ పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

భీమవరం టౌన్ : భీమవరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. శుక్రవారం భీమవరం పట్టణం 22, 25, 27వ వార్డుల్లో నిర్వహించిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సీతారామలక్ష్మి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా, విద్య, వైద్య, ఆర్థిక సహాయాన్ని, టిడిపి కార్యకర్తల సంక్షేమ సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాన్ని అందించనున్నామని తెలిపారు. టిడిపి నాయకులు, మాజీ కౌన్సిలర్లు విజ్జురోతు రాఘవులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

పెనుగొండ : రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చిన్నమల్లం గ్రామపంచాయతీ సర్పంచి సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం పితాని కాలనీలో 800 మీటర్ల సీసీ రోడ్డు పనులను ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ సహకారంతో చేపట్టామని అన్నారు.

ఎస్సి, ఎస్టి చట్టాలపై అవగాహన

తణుకు : ఎస్సి, ఎస్టి కేసుల్లో అరెస్టులు జరిగినప్పటికీ ట్రయల్ సమయంలో సాక్షులు సరిగా చెప్పకపోవడం వల్ల కేసుల్లో శిక్షలు పడటం లేదని, బాధితులు, సాక్షులు కోర్టుకు వచ్చి సాక్ష్యం సరిగా చెప్పాలని రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ అడిషనల్ ఎస్పీ అన్వర్ బాషా కోరారు. శుక్రవారం తణుకు జాతీయ రహదారిలో ఉన్న సిఎం ఫంక్షన్ హాల్లో ఏపీ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ ఏపీ సిఐడి, అడిషనల్ డిజిపి రవిశంకర్ అయ్యన్నార్, ఐజిపి వినీత్ బ్రిజ్లాల్ ఉత్తర్వులపై షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అత్యాచార నిరోధక చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. సదస్సులో సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శోభారాణి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగేశ్వరావు, న్యాయవాది జి.అబేద్కర్, రాజమండ్రి సిఐడి ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

యుఎస్ నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీతో ఎస్ఆర్కెఆర్ ఎంఒయు

భీమవరం టౌన్ : ఎస్ఆర్కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు యుఎస్లో మంచి విద్యాలయాల్లో చదువుకునేందుకు యుఎస్లోని నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీస్తో ఎంఒయు చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు చెప్పారు. ఈనెల 13వ తేదీన ముంబైలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ అసిస్టెంట్ వైస్ చాన్సలర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎన్రోల్మెంట్ మేనేజ్మెంట్ ఫెడరికోలింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ పాట్నర్ షిప్ ఫర్ సౌత్ ఆసియా ఎన్రోల్మెంట్ మేనేజ్మెంట్ వంశీకృష్ణ జంగాతో ఎంఒయు కుదుర్చుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్, ఓవర్సీస్ ఎడ్యుకేషన్ రిప్రెజెంటేటివ్ డాక్టర్ బిహెచ్వివిఎస్.లక్ష్మి మాట్లాడుతూ ఎంఒయు వల్ల నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో ఉన్నత విద్యకు ఎస్ఆర్కెఆర్ నుంచి వెళ్లి చేరే విద్యార్థులకు ఫీజులులో కొంతమేర తగ్గించడంతోపాటు, విద్యార్థులకు స్కాలర్ షిప్ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తారని ఆమె వెల్లడించారు. ఇటువంటి అవకాశాల్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కూటమి ప్రభుత్వంలో 'ఉండికి' పెద్దపీట

ప్రజాశక్తి - ఉండి


శుభాకాంక్షలు తెలుపుతున్న మండల నాయకులు

కూటమి ప్రభుత్వంలో ఉండి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెద్దపీట వేస్తున్నారని ఉండి మండలానికి చెందిన పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటీ స్పీకర్గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఉండి నియోజకవర్గ ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజును అమరావతిలో ఉండి మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత ఉండి నియోజకవర్గానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజుకు ఉప సభాపతి, మాజీ ఎంఎల్ఎ మంతెన రామరాజుకు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పన శాఖ కార్పొరేషన్ చైర్మన్ పదవి, వేగేశ్న కనకరాజు సూరికి క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పదవి, నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులకు పలు కార్పొరేషన్ డైరెక్టర్ పదవులు కట్టబెట్టి నియోజకవర్గానికి సముచిత స్థానం ఇవ్వడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎల్ఎను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కొత్తపల్లి నాగరాజు, పేరిచర్ల బాలరాజు, మంతెన సాయి లచ్చిరాజు, పొత్తూరి వెంకటేశ్వరరాజు, తోట శ్రీరాములు ఉన్నారు.

ఎఎస్ఐ రాజేంద్రకు సన్మానం

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు ఎఎస్ఐగా పనిచేస్తున్న యు.రాజేంద్ర పెంటపాడు పోలీస్ స్టేషన్కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి.వాసు ఆధ్వర్యంలో రాజేంద్రను శుక్రవారం మొగల్తూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ వై.నాగలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

నేరాలు - ఘోరాలు

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

రూ.5 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి - ఆచంట

పెదమల్లం పంచాయతీ పరిధి సిర్రావారి పేటలో శుక్రవారం ఉదయం సంభవించిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. లంక ధనరాజుకు చెందిన తాటాకిల్లు ప్రమాదంలో పూర్తిగా అగ్నికి ఆహుతైంది. కుమార్తె వివాహం కోసం దాచుకున్న రూ.80 వేల నగదుతో పాటు సుమారు 10 కాసుల బంగారం అగ్నికి ఆహుతైంది. ఐతే ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు సకాలంలో స్పందించి, మంటలను అదుపు చేసి ప్రమాద తీవ్రతను తగ్గించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం సంభవించినట్లు బాధిత కుటుంబం సభ్యులు ధనలక్ష్మి తెలిపారు. సమీపంలోనే లంక నరసింహమూర్తికి చెందిన భవనానికి కూడా పాక్షికంగా నష్టం వాటిల్లింది. పాలకొల్లు ఫైర్ స్టేషన్కు చెందిన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మిగిలిన మంటలను అదుపు చేశారు. బాధిత కుటుంబ సభ్యులు కట్టు బట్టలతో మిగిలారు. విఆర్ఓ మిరియాల శేషగిరిరావు, రెవెన్యూ సిబ్బంది బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.

బెల్ట్ షాపు నిర్వాహకుల అరెస్ట్

పాలకొల్లు : పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ శుక్రవారం నిర్వహించిన దాడులలో పాలకొల్లు రూరల్ మండలం వెదుళ్లపాలెం గ్రామానికి చెందిన మాదు వేంకటేశ్వరరావును అరెస్టు చేసి అతని వద్దనుంచి 7 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ మద్దాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు, సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ హెచ్చరించారు.

నరసాపురం: మొగల్తూరు మండలంలోని మోళ్లపర్రు గ్రామంలో బెల్ట్షాపు నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం ఆకస్మికంగా దాడి చేశారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్న కొల్లాటి నరసింహస్వామిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 06 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు నరసాపురం ఎక్సైజ్ ఎస్ఐ జైనులాబ్దిన్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఆచంట

గ్రంథాలయాల్లో ఉండే పుస్తకాలను చదవడం ద్వారా మేథాశక్తి పెంపొందుతుందని గ్రంథాలయ అధికారి కిరణ్ కుమార్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పోడూరు మండలం పండిత విల్లూరు శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడేటి రామకృష్ణ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెల్ఫోన్ వద్దు, పుస్తకం ముద్దు, పుస్తక పఠనం వల్ల కలుగు ప్రయోజనాలను వివరించారు. బలుసు సత్యనారాయణ, కోరాడ శ్రీను, ఆచంట భాస్కర్రావు పాల్గొన్నారు.

గణపవరం : పుస్తక పఠనం ద్వారా జ్ఞానసంపద కలుగుతుందని న్యాయవాది జివి.కృష్ణారావు అన్నారు. శుక్రవారం పిప్పర శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాల ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులతో పాటు ప్రతిఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ కె.ప్రవీణ్కుమార్, ఎంపిహెచ్ ఇఒ ఎం.వెంకటేశ్వర్లు, గ్రంథాలయ పరిపాలకులు పి.రంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నరసాపురం: ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలమని, గ్రంథ పఠనం ద్వారానే జ్ఞాన సముపార్జన సాధ్యమన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వారు, కార్యదర్శి శేఖర్ బాబు, సిఐ యాదగిరిలను శాలువాతో సత్కరించారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి ఆధ్వర్యంలో గ్రేడ్వన్ లైబ్రరీ ఎన్.కుమారికి ఉత్తమ గ్రంథపాలకురాలి అవార్డు వచ్చిన సందర్భంగా సన్మానం చేశారు.

తణుకు : పుస్తక పఠనం ఒక అలవాటుగా చేసుకుంటే మేథోసంపత్తి కలుగుతుందని ప్రజా వైద్యులు డాక్టర్ తాతిన రామబ్రహ్మం అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం తణుకు ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామబ్రహ్మం మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లి జ్ఞానాన్ని సంపాదించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు బెల్లంకొండ బుజ్జిబాబు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కౌరు వెంకటేశ్వర్లు, జి.ఉష, గ్రంథాలయ అధికారి కె.సుగుణకుమారి, రికార్డు అసిస్టెంట్ ఆర్.పృథ్వీనారాయణ పాల్గొన్నారు.

పాలకోడేరు : మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని గొల్లలకోడేరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ సూచించారు. గొల్లలకోడేరు శాఖ గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు శుక్రవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నాగేంద్రకుమార్ మాదక ద్రవ్యాలుపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రంథాలయాల్లో పుస్తక పఠనం చేయడం ద్వారా మేధాశక్తిని పెంపొందించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జి.బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉండి: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని యండగండి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు చెరుకువాడ రవికుమార్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉండి, యండగండి శాఖ గ్రంథాలయాలలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెరుకువాడ రవికుమార్, రిటైర్డ్ పోస్ట్మాస్టర్ బొండాడ సత్యనారాయణ పాల్గొన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సత్యరాజ్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యాన క్రీడా కిట్లు అందజేత

పాలకొల్లు : పాలకొల్లు ఎంఎంకెఎన్ మున్సిపల్ హైస్కూల్లో 1989 నుంచి 94 వరకు చదివిన పూర్వ విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు రూ.10,500 విలువ చేసే క్రీడా పరికరాలు అందించారు. విద్యార్థులు వర్షాకాల సమయంలో ఇండోర్లో ఆడుకునే విధంగా క్యారంబోర్డ్స్, స్కిప్పింగ్ రోప్స్, టెన్నికాయిట్ రింగ్స్, షటిల్ బ్యాట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాచ్ ప్రతినిధులు సుదర్శనం శేషుబాబు, వేగిరాతి భాస్కర్, గుణ్ణం రామాంజనేయులు, పాఠశాల హెచ్ఎం అడ్డాల సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు రుద్రరాజు బలరామరాజులకు అందించారు.

నెట్బాల్ పోటీల్లో గొరగనమూడి క్రీడాకారుల ప్రతిభ

పాలకోడేరు: గొరగనముడి స్వామి జ్ఞానానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 68వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారు. నెట్ బాల్ పోటీల్లో అండర్-14 బాలికలు, అండర్-17 బాలురు పశ్చిమగోదావరి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి, ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు వై.హేమలత తెలిపారు. ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 నెట్బాల్ బాలబాలికల పోటీలలో బాలికల విభాగంలో ద్వితీయస్థానం సాధించారని తెలిపారు. ఈ జట్టులో డి.జోష్న నాగసాయి, పి.వసుంధర, టి.మహాలక్ష్మి, డి.గీతిక, జి.అనుస్య, నెల్లూరు జిల్లాలో ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు జరిగిన అండర్-17 బాలుర నెట్బాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారని, ఈ జట్టులో ఎన్.విలియం, కె.హర్షవర్ధన్, బి.రాజేష్, ఎ.నిఖిల్ వినయ్, కె.లోకేష్, ఎస్.మహేష్ బాబులు విజయం సాధించడం జరిగిందన్నారు. అండర్-14 విభాగంలో డి.జోష్న నాగసాయి, జి.సురేష్ బాబు, అండర్-17 విభాగంలో ఎన్.నిఖిల్ వినయ్, స్టాండ్ బై కె.హర్షవర్ధన్లు జాతీయ స్థాయి పోటీలకి ఎంపికైనట్లుగా పిడిఎన్.విజయలక్ష్మి తెలిపారు. గొరగనముడి గ్రామ సర్పంచి గొట్టుముక్కల శివాజీ రాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీపొన్నమండ బాలకృష్ణ, ఎంపిటిసి కృష్ణకుమారి, సినీ నటులు శ్రీరామ్ జగన్, పెద్దలు కెఎస్ఎన్.మూర్తి, పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ ఎం.దుర్గ క్రీడాకారులకు కప్పుతోపాటు మెడల్స్, సర్టిఫికెట్స్తో అభినందించారు.

'ఆరోగ్యకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం'



పండేటిని సత్కరిస్తున్న గ్రామస్తులు

పాలకోడేరు : ఆరోగ్యవంతమైన గ్రామాలు తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ భూపతి రాజు పండేటి అన్నారు. కోరుకొల్లు గ్రామంలో గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో మంతెన వెంకట ప్రహ్లాద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్వోప్లాంట్, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. 2021లో గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ స్థాపించి తెలుగు రాష్ట్రాలలో 75 గ్రామాలను దత్తత తీసుకున్నట్టు చెప్పారు. దీనిలో 26 గ్రామాల్లో తమ ఫౌండేషన్ ద్వారా సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. కోవిడ్ సమయంలో వైద్యులకు సూచనలు, సలహాలు అందించడమే కాకుండా ప్రజలకు వైద్య సేవలను అందజేశామన్నారు. గ్రామస్థాయిలో రైతులకు ఆపన్న హస్తం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ముందుకు సాగుతున్నామన్నారు. మంతెన వెంకట ప్రహ్లాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంతెన యోగేంద్ర కుమార్ (బాబు) మాట్లాడుతూ తమ గ్రామంలో గ్రామస్తుల సౌకర్యార్థం ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ పిఆర్కె.వర్మ, మైప సర్పంచి గొట్టుముక్కల తిరుపతి రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమన్వయకర్తగా వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు

కాళ్ల : ఎపిలో బలోపేతం దిశగా కాంగ్రెస్ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే పలు నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించిన అధిష్టానం తాజాగా ఉండి నియోజకవర్గ సమన్వయకర్తగా వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు నియమితులయ్యారు. ఈయన ఉండి నియోజకవర్గ సమన్వయకర్తగా ఎన్నికకావడం ఇది రెండోసారి. ఈయన కాళ్ల ఎంపిపిగా, పిసిసి సభ్యులుగా పనిచేశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఉండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఉండి నియోజకవర్గ ఇన్ఛార్జిగా పని చేస్తున్నారు.

యాత్రికులకు సౌకర్యాలు కల్పించాలి


అమ్మవారి చీరల అమ్మకం

పెనుగొండ : కార్తీక పౌర్ణమి శుక్రవారం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున నాగరేశ్వర వాసవి మద్దిని కన్యకా పరమేశ్వరి ఆలయానికి పోటెత్తారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయానికి రావడంతో కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆలయ అధికారులు విఫలమయ్యారు. అరకొర సౌకర్యాలు మాత్రమే ఏర్పాటు చేశారని భక్తులు వాపోతున్నారు. ఇన్ఛార్జి ఇఒతో ఆలయం అభివృద్ధికి నోచుకోవట్లేదని, గుడి మీద రావి చెట్లు పెరిగిపోవడం, గతంలో అమ్మవారి వెండి దొంగిలించడం, ప్రయివేట్ వ్యక్తులతో అమ్మవారి చీరలు, జాకెట్ ముక్కలు అమ్మకాలు జరుగుతున్నాయని, అమ్మవారికి ఆదాయం తగ్గుతుందని గతంలో పాటలు పెట్టేవారిని, అమ్మిన డబ్బులను అధికారుల చేతులు మారుతున్నాయని పలువురు వాపోతున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో భక్తులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, ఇప్పటికైనా ఈ ఆలయానికి ఫుల్ టైం పనిచేసే ఇఒను వేయాలని భక్తులు కోరుకుంటున్నారు.

ఎస్ఆర్కెఆర్ ప్రొఫెసర్ శ్రీదేవికి డాక్టరేట్

భీమవరం టౌన్ : భీమవరం ఎస్ఆర్కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న దండు శ్రీదేవికి కెఎల్డీమ్డ్ టుబి యూనివర్సిటీ మ్యాథమెటిక్స్లో పిహెచ్డి ప్రధానం చేసిందని ఇన్ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బిహెచ్వివిఎస్.రామకృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ డాక్టర్ శ్రీదేవిని యాజమాన్యం తరపున ఘనంగా సత్కరించారు. శ్రీదేవి మాట్లాడుతూ 'సమ్ ప్రాబ్లమ్స్ ఆన్ ఎంహెచ్డి కన్వేక్టివ్ ఫ్లోస్ త్రో పోరస్ మీడియా' అనే అంశంపై అదే యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్వి.రమణ మూర్తి పర్యవేక్షణలో తాను చేసిన పరిశోధనకు యూనివర్సిటీ పిహెచ్డి ప్రధానం చేసిందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు శ్రీదేవిని అభినందించారు.

మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబును కలిసిన అంజయ్య

నరసాపురం : నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య శుక్రవారం అమరావతిలో మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.కన్నబాబును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నరసాపురంలో దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు.

అభివృద్ధి ప్రణాళికల తయారీపై శిక్షణ



కాళ్ల : మాట్లాడుతున్న ఎఒ ఎంఎస్ ప్రభాకర్

కాళ్ల: గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రామీణాభివృద్ధి గ్రామపంచాయతీ డెవలప్మెంట్ రిసోర్స్ సెంటర్ అధికారిణి యండగండి ఎపిఎస్.రామలక్ష్మి పేర్కొన్నారు. కాళ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.స్వాతి అధ్యక్షతన గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళికల తయారీపై శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ స్వాతి మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడానికి అవసరమైన పద్ధతులు, అనుసరించవలసిన విధానాల గురించి వివరించారు. పంచాయతీలకు వచ్చే నిధులను బట్టి ప్రాధాన్యతా క్రమంలో సర్పంచులు, అధికారులు, ప్రజల సమన్వయంతో వ్యవహరించి ప్రణాళికలు సిద్ధం చేసుకొని గ్రామాలాభివృద్ధికి శ్రీకారం చుట్టాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఇఒపిఆర్డి ఎంవి.భాస్కరరావు, ఎఒ ఎంఎస్.ప్రభాకర్, మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఉండి: గ్రామ పంచాయతీల సమగ్రాభివృద్ధి ప్రణాళికపై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎస్.రవీంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో 2025-26 సంవత్సరానికి సంబంధించి గ్రామ సమగ్రాభివృద్ధి కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనులను ఎంపిక చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపిడిఒ అధికారులకు సూచించారు. మండల తహశీల్దార్ కె.నాగార్జున పాల్గొన్నారు.

మొగల్తూరు : మండలంలో గ్రామాల అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపై శుక్రవారం ఆ శాఖల సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. మొగల్తూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పంచాయతీ ఆదాయం మెరుగుపరిచే విధానాలపై అవగాహన కల్పించారు. కె.రాజ కిషోర్, ఇఒపిఆర్డి మేడిది నవీన్ కిరణ్, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ఛార్జిగా హరికిరణ్


షర్మిలతో హరికిరణ్

పాలకొల్లు : పాలకొల్లు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ఛార్జిగా పిసిసి సభ్యులు కొరగింజల హరికిరణ్ శనివారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయనను 3 రోజుల క్రితం పిసిసి అధ్యక్షురాలు షర్మిల నియమించారు. దీంతో యువకుడు, ఉత్సాహ వంతుడు అయిన కిరణ్ భారీ అభిమానులు మధ్య బాధ్యతలు చేపట్టనున్నారు.

కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్గా పొలిశెట్టి

నరసాపురం: కాంగ్రెస్ నరసాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్గా పొలిశెట్టి వీర వెంకట నారాయణ స్వామి(బాబ్జి)ను నియమిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. పొలిశెట్టి బాబ్జి గతంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు. గత 30 ఏళ్ల నుంచి ఆయన కుటుంబం కాంగ్రెస్లో కొనసాగుతుంది. ఈ సందర్భంగా అధ్యక్షురాలు షర్మిలారెడ్డికి, పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

జిల్లా మలేరియా అధికారి రాజకుమార్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పశ్చిమగోదావరి జిల్లా మలేరియా అధికారి డాక్టర్ గులాబ్ రాజ్కుమార్ హెచ్చరించారు. వెంకటరామన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవలను వైద్యాధికారి డాక్టర్ ఎస్.హర్ష కుమార్ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిహెచ్సి లాబ్, ఫార్మసి, కోల్డ్ చైన్ సిస్టమ్ రికార్డులు పరిశీలించి తగు విధానంలో సూచనలు చేశారు. అనంతరం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఆరోగ్య పర్యవేక్షకురాలు మోహనమ్మ, గ్రామ కార్యదర్శి సుసాన్న, ఆరోగ్య సహాయకుల పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.No.773 of 2019

Between:
Sri Anusuri Balasubha Prudhvi Teja ... Plaintiff
And: GVMC rep. by its Commissioner, Visakhapatnam and others ...Defendants
To : M/s. Kanchana Constructions Rep. by its Managing Partner Sri Nama Venkateswarlu, S/o. Late Subba Rao, Hindu, aged 59 years, R/o. D.No.1-93, Tallapudi Village, Tallapudi Mandal, West Godavari District. . . . (Defendant No.8)

NOTICE

Take notice that the above named Plaintiff has filed a suit against the Defendants for a declaration that the notice affixed to the door of the suit schedule property in RC No.11025/2016/ACP-III, dated 28-03-2019 is illegal, capricious, unenforceable under law and void: and for consequential relief of grant of permanent injunction restraining the Defendant No.1 and their employees, men and agents from ever interfering with the peaceful possession and enjoyment of the suit schedule property by the Plaintiff in any manner whatsoever and for costs and such other reliefs. As such you are hereby summoned to appear in the above Court in Person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on 16-12-2024 at about 10-30 A.M., in default of your appearance on that day the suit will be heard and determined in your absence.

SRI KV RAJA SEKHAR,
SRI M.B. GANESH,
Advocates, Opp. District Court, Beside West End Bakery, Visakhapatnam
Visakhapatnam, Date: 15-11-2024
Cell : 98486 17890, 9603937072

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నాదెళ్ళ వెంకట కుమార్ అను నేను కృష్ణా జిల్లా, గన్నవరం, శ్రీనగర్ కాలనీలో డోర్.నెం.2-56/1లో నివసిస్తున్నాను. నేను ది.**12-11-2024**వ తేదీన ఏలూరు పని నిమిత్తం రాగ, ఏలూరు వన్టౌన్ గడియారపు స్థంభం దగ్గర నా ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది. **దస్తావేజు నెం.38449/2024,** సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్కు సంప్రదించగలరు. సదరు ఒరిజినల్ దస్తావేజు **38449/2024**పై ఎవరైనను ఏ విధమైనటువంటి లావాదేవీలు జరిపినను అవి చెల్లనేరవు.

నాదెళ్ళ వెంకట కుమార్, S/o.చిన్మయచారి, డోర్.నెం.2-56/1, గన్నవరం, కృష్ణాజిల్లా. సెల్:9949662895, 9989611310

CHANGE OF NAME

I, **KONDETI JESSIN** S/o. Kondeti Abraham, D.No. 15-3-194, NTR Colony, Near BC Hostel, Narasapuram - 534275, W.G.Dt., A.P. I have changed my name from **KONDETI JASSIN** (Old name) to **KONDETI JESSIN** (New name) hence after all my documents and correspondence will be countinue with my New name **KONDETI JESSIN**

లింక్ దస్తావేజు పోయినది

నాక్లయింటు అయిన **మంగి నాగిరెడ్డి**, S/o.అప్పారావు రెడ్డి, తాడేపల్లిగూడెం పట్టణ కాపురస్తుల ఇచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా నాక్లయింటు యొక్క క్రియ దస్తావేజుకు, పూర్వ దస్తావేజు యొక్క లింకు దస్తావేజు అయిన క్రయ దస్తావేజు నెం.**2839/2012**, తేది. **07-04-2012, SRO** తాడేపల్లిగూడెం నెంబరు గల లింక్ దస్తావేజు ది.**05-11-2024**వ తేదీన తాడేపల్లిగూడెం బస్టాండు సెంటరు నందు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. కనుక పై నెంబరు గల లింక్ దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల ఈ తేదీ నుండి 7రోజుల లోపల ఈ క్రింది అడ్రస్కి తెలియపర్చవలసినదిగా కోరుచున్నాము.

యన్.రవిశంకర్,
అడ్వకేటు, డోర్నెం.79-16-05
పోస్టల్ కోలనీ, వివేకానంద వీది, రాజమండ్రి
సెల్:944324108

ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.192/2018

బిట్వీన్ :
1.బండి సుబ్రహ్మణ్యస్వామి
2.బండి జ్యోతి బాసు ...వాదులు
Vs
1.బండి సత్యనారాయణ ...ప్రతివాదులు
2.బండి లక్ష్మి
3.బాలం నాగమణి
4.పెదపూడి దావీదు
5.పెదపూడి రాణి
టు
5th Defendant :
పెదపూడి రాణి, భర్త దావీదు, డోరునెం.2-85, పెదమామిడిపల్లి, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా.

పై నెంబరు దావాలో 5వ ప్రతివాది హాజరు నిమిత్తం ది.**10-12-2024** సం.రం తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజున పై కోర్టు వారి ఎదుట ఉ.10.30 ని॥లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరు అయి మీ వాదన దాఖలు చేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు దావా ముందు గ్రంథము జరుపబడును. కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

పాలకొల్లు
ది.15-11-2024
యం.వెంకట రామారెడ్డి
న్యాయవాది, పాలకొల్లు, ప.గో.జిల్లా.

In The Court Of The Senior Civil Judge (Senior Division) Bhimavaram
E.A.No.128/2023 ; E.P.No.37/2016
O.S.No.209/2015

D.H.R: Katta Padma
J.D.R's: Bhupathiraju Venkata Sri rama Raju (Died) & Others
3rd JDR: Bhupathiraju Bala, W/o. Late Venkata Srirama Raju.
4th JDR: Kalidindi Saritha, W/o. Sai Rama Krishnam Raju, D/o. Late Bhupathiraju Venkata Srirama Raju.
5th JDR: Mantena Vanitha, W/o. Madhu Rama Linga Raju, D/o. Late Bhupathiraju Venkata Srirama Raju.
JDR's 3 to 5 R/o. H.No.7-7-41, Bupathiraju Nagar, Near Agriccultural Market Yard, Kumuda Valli Road, Bhimavaram.

పై నెంబరు అమలు గ్రంథములో చనిపోయిన 1వ జె.డి.ఆర్. స్థాన మిమ్ములను ఎల్.ఆర్.ఎస్. చేయించి ఇ.ఎ.నెం.128/2023 పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో మీకు నోటీసులు అమలు నిమిత్తం అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా అందుకొని యుండుట లేరు కాబట్టి మీకు నోటీసులు అములు నిమిత్తం **ది.26-11-2024 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

RAMANI CASTRO (VARMA)
Bhimavaram, 16-11-24.
Advocate, Bhimavaram. Cell: 9866124644

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ నూజివీడు XVవ అదనపు జిల్లా మరియు సెషన్స్ వారి కోర్టులో
సి.ఆర్.ఎల్.ఎమ్.పి.855/2023
ఇన్
సి.ఆర్.ఎల్.ఆర్.పి.38/2023

బిట్వీన్ :
జక్కం ఏసుపాదం, S/o.కాంతయ్య @ మోషే, వయస్సు 60 సం॥లు, R/o.ఆగిరిపల్లి రోడ్డు, గన్నవరం పోస్టు & మండలం, కృష్ణా జిల్లా. **...పిటీషనర్**
అండ్
జక్కం ఝాన్సీ, W/o.యేసుపాదం, వయస్సు 55 సం॥లు, R/o.డోరునెం.7-32/3, NTR కాలనీ, నూజివీడు టౌన్ & మండలం, ఏలూరు జిల్లా. **...రెస్పాండెంట్**

ఈ నెంబరు సి.ఆర్.ఎల్.ఎమ్.పి లో మీకు కోర్టు ద్వారాను రిజిష్టరు పోస్టు ద్వారాను సమన్లు పంపగా సదరు సమన్లు తీసుకోకుండా కాలయాపన చేసి నందున సదరు సమన్లు అమలుకుగాను కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము తెలియచేయడమైనది. కాన తేదీ **21-11-2024**న మీరు ఉదయం 10.30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచు కొనవలెను. లేనిచో మీకు పరోక్షమున తీర్మా నించబడునని తెలియపరచడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 21-11-2024

పి.అంబేద్కర్
అడ్వకేట్ ఫర్ పిటీషనర్
గన్నవరం, కృష్ణాజిల్లా.

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ నూజివీడు XVవ అదనపు జిల్లా మరియు సెషన్స్ వారి కోర్టులో
సి.ఆర్.ఎల్.ఆర్.పి.38/2023

బిట్వీన్ :
జక్కం ఏసుపాదం, S/o.కాంతయ్య @ మోషే, వయస్సు 60 సం॥లు, R/o.ఆగిరిపల్లి రోడ్డు, గన్నవరం పోస్టు & మండలం, కృష్ణా జిల్లా. **...పిటీషనర్**
అండ్
జక్కం ఝాన్సీ, W/o.యేసుపాదం, వయస్సు 55 సం॥లు, R/o.డోరునెం.7-32/3, NTR కాలనీ, నూజివీడు టౌన్ & మండలం, ఏలూరు జిల్లా. **...రెస్పాండెంట్**

ఈ నెంబరు సి.ఆర్.ఎల్.ఎమ్.పి లో మీకు కోర్టు ద్వారాను రిజిష్టరు పోస్టు ద్వారాను సమన్లు పంపగా సదరు సమన్లు తీసుకోకుండా కాలయాపన చేసి నందున సదరు సమన్లు అమలుకుగాను కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము తెలియచేయడమైనది. కాన తేదీ **21-11-2024**న మీరు ఉదయం 10.30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచు కొనవలెను. లేనిచో మీకు పరోక్షమున తీర్మా నించబడునని తెలియపరచడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 21-11-2024

పి.అంబేద్కర్
అడ్వకేట్ ఫర్ పిటీషనర్
గన్నవరం, కృష్ణాజిల్లా.

మహారాజశ్రీ నరసాపురం ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కం ఒకటవ అదనపు జుడీషియల్ మేజిస్ట్రీ ఆఫ్ ఫస్టుక్లాస్
O.S.No.184/2022

చింతా విజయలక్ష్మి **...వాది**
మరియు
1.అడ్డాల వేంకటేశ్వరి వగైరా **...ప్రతివాదులు**
To.
అడ్డాల వేంకటేశ్వరి, భర్త ప్రభాకరరావు, 22వ వార్డు, ముద్దల వారి వీధి, నరసాపురం, పశ్చిమ గోదావరి జిల్లా.

మీపై వాది పై కోర్టులో పై దావా ఆస్తి స్వాధీనము నిమిత్తం దావాను దాఖలు చేసినందున సదరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు పలుమార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపించినను 1వ ప్రతివాది అయిన మీరు (అడ్డాల వేంకటేశ్వరి) ఉద్దేశ్య పూర్వకముగా త్రిప్పిపంపించి వేసినందున శ్రీపైకోర్టు వారు మీ హాజరు నిమిత్తం పత్రికలో ప్రకటన చేయ వలసినదిగా ఆర్డర్ జారీ చేసినారు. సదరు ఆర్డర్ ప్రకారం దావా **ది.28-11-2024** తేదికి వాయిదా అయి వున్నది. కాబట్టి మీరు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట పై తేదీని పగలు 10.00 గంటల నుండి హాజరై ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేని యడల మీ పరోక్షమున పై దావా తీర్మానం చేయబడును.
// By Order of Court //

నరసాపురం
తేది.15-11-2024
రామారావు పొన్నమండ
అడ్వకేట్, నరసాపురం
సెల్: 9391374567